ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
29-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 87

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD










### బెదరింపులకు ఆధునిక

# భారత్ లొంగదు

**మన రక్షణ కవచం సుదర్శన చక్రం**

**ఉడిపి పర్యటనలో ప్రధాని మోడీ**

**ఉడుపితో అనుబంధం విడదీయరానిది**

**లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ**

**బెంగళూరు, ప్రభాత సూర్య:** ఆధునిక భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా

2లో

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

**బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు డిమాండ్..అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

- కాళేశ్వరంతోనిజామాబాద్‌కు ఒరిగిందేమీ లేదని వ్యాఖ్య
- నిజాం సాగర్ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి
- జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి పర్యటనలో జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

**కామారెడ్డి,ప్రభాత సూర్య:** కామారెడ్డిలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్‌రోకో నిర్వహించారు. కవిత పట్టాలపై బైఠాయించి ఆందోళన చేశారు. కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి ఆమె చేతికి స్వల్ప గాయమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శుక్రవారంకామారెడ్డిలో పర్యటిస్తున్నారు.





## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

**పురుగులన్నం లేకుండా కాపాడండి**

**ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్**

2,3లో

### పంచాయితీ ఎన్నికలకు

## లైన్ క్లియర్

**ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ**

**తామే ఎన్నికలు నిర్వహించాలని..స్టే ఎలా విదిస్తాం**

**పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం**



హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**

### కెసిఆర్ దొంగ దీక్షలతో

# తెలంగాణ రాలే

**ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు**

**సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం**

**ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి**

**బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**



**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని..

### కెసిఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

**విమర్శకులకు మాజీమంత్రి తలసాని విసుర్లు**

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు

2,లో



## పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

**1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన**

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు

2లో

## మెస్సీ రాకపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భారత పర్యటనకు సమయం ఆసన్నమైంది. డిసెంబరు 13- 15 వరకు అతడు కోల్‌కతా, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో పర్యటించనున్నాడు. ఈ నేపథ్యంలో మెస్సీ సోషల్ మీడియా వేదికగా భారత ప్రజలకు ధన్యవాదాలు తెలిపాడు. "ఇండియా నుంచి లభిస్తున్న ప్రేమకు నేను ముగ్ధుడినైపోయాను. GOAT టూర్



2లో

## కోకాపేట్ లో ఎకరాకు

# రూ.151.25 కోట్లు

**నియో పోలీస్ ఈ- ఆక్షన్స్ కొత్త రికార్డులు**

**మరింత ఎత్తుకు రెండో విడత భూస్వామ్య విలువలు**

**గండిపేట ప్రభాత సూర్య:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ శుక్రవారం నిర్వహించిన నియో పోలీస్ ఈ- ఆక్షన్ రెండో విడతను విజయవంతంగా పూర్తిచేసింది. నవంబర్ 24 న జరిగిన మొదటి విడతలో సాధించిన అత్యద్భుత ఫలితాలను మించి ఈ విడత మరింత ఆశ్చర్యకర విజయాలను నమోదు చేసింది. భూవిలువలు వేగంగా పెరగడం, పోటీ తీవ్రమవ్వడంతో నీయో పోలిస్ దేశంలో అత్యంత విలువైన నగర భూస్వామ్య కేంద్రాలలో ఒకటిగా తన స్థానం మరింత బలపర్చుకుంది. ఈ ఆక్షన్‌లో 4.03 ఎకరాల విస్తీర్ణం గల ప్లాట్ 15, 5.03 ఎకరాల ప్లాట్ 16ను ఉంచారు.

# పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లియర్

ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్‌ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు.

# బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు

భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుందని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం అన్నారు.. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుందని మోదీ తెలిపారు. అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణెెంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు. ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు.

# పంచాయితీ ఎన్నికలపై సీఎం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం



రాయపూర్,నవంబర్28(ఆర్ఎన్ఎ): మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# కోకాపేట్ లో ఎకరాకు రూ.151.25 కోట్లు

ఉదయం 11 గంటలకు ప్రారంభమైన బిడ్డింగ్ సాయంత్రం 6.30 గంటలు దాటేంతవరకు అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. ఇది డెవలపర్‌ల నుంచి వచ్చిన గట్టి ఆసక్తిని, పోటీ తీవ్రతను ప్రతిబింబిస్తుంది. ప్లాట్ 15 ఎకరాకు రూ.151.25 కోట్ల విలువ వద్ద ముగిసింది. ఈ ప్లాట్‌ను లక్ష్మీ నారాయణ గుమ్మడి, కార్తీశ్ రెడ్డి మద్దుల, శరత్ వెంట్రప్రగడ, శ్యామ్ సుందర్ రెడ్డి వంగాల తీసుకున్నారు. ప్లాట్ 16 ఎకరాకు రూ.147.75 కోట్ల విలువ వద్ద ముగిసి, గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ ఈ ప్లాట్‌ను సొంతం చేసుకుంది. ఈ రెండు ప్లాట్ల ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మొత్తం రూ.1352 కోట్లు లభించాయి. మొదటి విడతలో వచ్చిన ఆదాయం కలుపుకుని, ఇప్పటివరకు నియో పోలిస్ ఆక్షన్‌ల ద్వారా సమకూరిన మొత్తం విలువ రూ.2708 కోట్లకు చేరుకుంది. ఈ రికార్డు స్థాయి ఫలితాలతో, ఒక్క ఎకరానికి సగటు విలువ రూ.142.83 కోట్లకు చేరింది. ఇది హైదరాబాద్ భూముల మార్కెట్‌లో ఇప్పటివరకు కనిపించిన అత్యధిక పెరుగుదలలలో ఒకటిగా గుర్తింపు పొందుతోంది. నియో పోలిస్ ఒక అభివృద్ధి చెందుతున్న ప్రీసింక్ట్ నుంచి ప్రముఖ జాతీయ, ప్రాంతీయ డెవలపర్‌లకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా ఎదిగిందని ఫలితాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. రెండు విడతలూ వరుసగా రికార్డు స్థాయిలో విలువలు సాధించడంతో, డిసెంబర్ 03న నియో పోలిస్, డిసెంబర్ 5 న గోల్డెన్ మైల్‌లో నిర్వహించనున్న ఈ- ఆక్షన్‌లపై డెవలప్‌మెంట్ కమ్యూనిటీ నుంచి మరింత బలమైన ఆసక్తి ఉండనుందని అంచనా.

# కామారెడ్డిలో కవిత రైల్వే రోకో

ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహించారు. ఆమెతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కవితను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. అనంతరం వారు ట్రాక్‌పై కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు అప్రమత్తమైన కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి జాగృతి నేతలను అక్కడ నుంచి తప్పించే ప్రయత్నం చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో కవితను అరెస్ట్ చేశారు. ఈ పెనుగులాటలో కవిత చేతికి స్వల్ప గాయమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం దారుణమన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు అడ్డుకుంటూ కుట్రలు చేస్తున్నాయని కవిత ఆరోపించారు. ఇకపోతే కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఒరిగిందేమీ లేదని విమర్శలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూడికతీతను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ టూరిజం, కౌలాస్ కోట ఓ స్పాట్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. మొంథా తుఫానుతో జిల్లాలో పత్తి రైతులు నష్టపోయారని చెప్పుకొచ్చారు. జుక్కల్ ప్రాంతంలో జిన్నింగ్ మిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జిన్నింగ్ మిల్ కోసం జాగృతి పోరాటం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పేరుతో డబ్బులు తీసుకోవద్దని సూచించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఆయా సమస్యలపై పార్టీలను ప్రశ్నించాలని సూచించారు. రోడ్ల కోసం ఆందోళన చేస్తుంటే జుక్కల్ ఎమ్మెల్యే యువకుల మీద కేసులు పెట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. యువతపై నమోదైన కేసులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు.

# కెసిఆర్ దీక్ష చేసినప్పుడు మీరంతా ఏమయ్యారు

చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివర్ణించారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి దంటూ ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు పంచితే.. ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తలసారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మాట్లాడుతున్న వాళు ళ.. తెలంగాణ ఏర్పాటు చేసే సమయంలో ఎక్కడున్నారంటూ? ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్టాన్ని సాధించకుంటే.. ఇప్పుడు మాట్లాడుతున్న వాళ్ళకి పదవి ఎక్కడిదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు.

# కెసిఆర్ దొంగ దీక్షలతో తెలంగాణ రాలే

దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. 0

## అధికారాలను హరించేదిగా

# కేంద్ర విత్తన బిల్లు

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు గట్టిగానే తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

హైదరాబాద్,నవంబర్ 28(ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు.

# మెస్సీ రాకపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

త్వరలోనే ఆరంభం కానుంది. తొలుత కోల్‌కతా, ముంబై, ఢిల్లీలకే నా పర్యటన పరిమితం కాగా.. ఇప్పుడు హైదరాబాద్ కూడా జాబితాలో చేరింది. త్వరలోనే ఇండియాకు వస్తున్నా" అంటూ మెస్సీ హర్షం వ్యక్తం చేశాడు. ఇందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. "ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ డిసెంబరు 13న హైదరాబాద్‌కు రాబోతున్నారు. ఆయనకు స్వాగతం పలికేందుకు, ఆతిథ్యం ఇచ్చేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. మెస్సీ వంటి దిగ్గజాన్ని చూడాలని మన సిటీతో పాటు ప్రతి ఒక్క ఫుట్‌బాల్ అభిమాని కోరుకుంటారు. ఆయన మన గడ్డ మీద అడుగుపెట్టబోతున్నారు. గర్వం, సంతోషంతో నిండిన మనసుతో హైదరాబాద్ ఆయనకు ఆతిథ్యం ఇస్తుంది. మన ఆతిథ్యమే ఇక్కడి ప్రజల మనసు ఏమిటో ఆయనకు తెలియజేస్తుంది" అంటూ రేవంత్ రెడ్డి ఉద్వేగపూరిత ట్వీట్ చేశారు. కాగా మెస్సీ తన టూర్‌లో భాగంగా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడటంతో పాటు ఫుట్‌బాల్ క్లినిక్‌లు ప్రారంభిస్తాడు. మ్యూజిక్ కన్సర్ట్‌తో పాటు సన్మాన కార్యక్రమాలు కూడా జరుగుతాయి.

# జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు


**ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య 28:** ఇబ్రహీంపట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. సామెల్, సిపిఎం సీనియర్ నాయకులు ఎ. వెంకటేష్ పూలమాల వేస్తూ ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక నాయకులు కూడా పాల్గొని తమ భావాలను వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడిన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడా సామెల్ "వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు జీవితాంతం కృషి చేసిన అసమాన సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఈ దేశ చరిత్రలో అజరామరుడు. అంటరాని తనం, కులవ్యవస్థ నిర్మూలనలో అగ్రగామిగా నిలిచిన పూలే దంపతులు మహిళోద్ధరణకు చేసిన సేవలు అనన్యసామాన్యమైనవి," అని పేర్కొన్నారు. 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించడం సమాన హక్కుల కోసం పోరాటానికి కొత్త దారితీసిందని, అన్ని



మతాలు, కులాల ప్రజలు చేరగలిగిన ఈ సంస్థ అణగారిన వర్గాల అభ్యున్నతికి కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తుచేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలని ప్రారంభించిన పూలే దంపతులు భారతదేశంలో మహిళా విద్యకు పునాధులు వేసిన వారని, వితంతువుల కోసం ప్రత్యేక గృహాన్ని కూడా స్థాపించినట్టు ఆయన వివరించారు. విద్య విశ్వీకరణకు మొట్టమొదటి వాదులుగా పూలే నిలిచారని సామెల్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. జెగదీశ్, సిపిఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు, జిల్లా కమిటీ సభ్యులు ఛ. జంగయ్య, పి. జెగన్, డి. కిషన్, సీనియర్ నాయకులు ఎ. వెంకటేష్, ఛ. ముషాలయ్య, మండల కమిటీ సభ్యులు ఎర్పుల వీరేషం, గణేష్, నర్సింహా, రమేష్, గిరి, ప్రభాకర్, విజయ్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గోపి రజక


## మహిళోద్ధరకుడు పూలే అని పలువురు నాయకులు కొనియాడారు



**అంబర్ పేట్, నవంబర్ 28( ప్రభాత సూర్య):** అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి .తాడిత పీడిత వర్గ ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అంబర్ పేట్ అలీ కేఫ్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం , సామాజిక సంస్కరణ ఉద్యమంలో పాల్గొన్నారు . భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నంలో భాగంగా బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో పూలే జంట అని పలువురు అభిప్రాయపడ్డారు. ఆయన ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

# జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## బుంగ సతీష్ సీనియర్ జర్నలిస్ట్



**నల్గొండ నవంబర్28 ప్రభాత సూర్య:** మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి పురస్కరించుకుని, క్లాక్ టవర్ సెంటర్ లో విగ్రహానికి పూలమాల వేస్తూ ఘనంగా నివాళు లర్పించారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు జీవితాంతం కృషి చేసిన అసమాన సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఈ దేశ చరిత్రలో అజరామరుడు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనలో అగ్రగామిగా నిలిచిన పూలే దంపతులు మహిళోద్ధరణకు చేసిన సేవలు అనన్యసామాన్యమైనవి అని పేర్కొన్నారు. 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్'ను స్థాపించడం సమాన హక్కుల కోసం పోరాటానికి కొత్త దారితీసిందని, అన్ని మతాలు, కులాల ప్రజలు చేరగలిగిన ఈ సంస్థ అణగారిన వర్గాల అభ్యున్నతికి కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తుచేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలని ప్రారంభించిన పూలే దంపతులు భారతదేశంలో మహిళా విద్యకు పునాధులు వేసిన వారని, వితంతువుల కోసం ప్రత్యేక గృహాన్ని కూడా స్థాపించినట్టు ఆయన వివరించారు. విద్య విశ్వీకరణకు మొట్టమొదటి వాదులుగా పూలే నిలిచారని తెలిపారు

# పోలీసు ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు మేఘా హెల్త్ క్యాంప్

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




**నల్గొండ నవంబర్ 28 ప్రభాత సూర్య:** పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి సంకల్పంతో అపోలో,రినోవా, మెడికవర్, మ్యాక్స్ విజన్ , రైన్బో చిల్డ్రన్,క్లౌ డెంటల్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జిజిహెచ్ నల్లగొండ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ%శీ%లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అధికారులకు,సిబ్బందికి వారి కుటుంభం సభ్యులకు నిపుణులైన కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, గైనకాలజిస్ట్, గ్యాస్ట్రాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిషన్, ఆంకాలజీ,ఈయన్టీ, పల్మనాలజీ,దంత సంబంధిత వైద్యులతో సుమారు 2000 మంది సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీ, 2 డి.ఈకో, పి.ఎఫ్టి, బి.ఎండి డిజిటల్ ఎక్సరే లాంటి పరీక్షలు నిర్వహించి వైద్యులు తగు సూచనలు, సలహాలు అందించి కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారం తో మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు. ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపు లు నిరహిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన మెడికల్ క్యాంపులో 8 మందికి గుండె సంబంధిత వ్యాదులు ఉన్నాయని గమనించి సరైన చికిత్స అందించి కాపాడడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్.బి డియస్పి మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, డాక్టర్ ఉదయభాస్కర్, సుదీర్, ఆర్థోపెటిక్, డాక్టర్ సాయి సందీప్ పాలమానాలాజిస్ట్, అంకలాజిస్ట్ డాక్టర్ సాయి, డాక్టర్ సుజాత గైనకాలగిస్ట్, డాక్టర్ డేవిడ్ ప్రిడియాట్రీషన్, ఐ.యం.ఎ ప్రసిడెంట్ డాక్టర్ రమేష్,డాక్టర్ పుల్లారావు,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, మహా లక్ష్మయ్య,రాజశేఖర్ రెడ్డి,శ్రీను నాయక్, రఘువీరారెడ్డి,ఆర్ఐలు సంతోష్,శ్రీను, నరసింహ, ఎస్ఐలు, సైదులు, గోపాల్ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహత్మ పూలేకు ఘన నివాళులు నేలపట్ల సత్యనారాయణ




**నల్గొండ నవంబర్ 28 ప్రభాత సూర్య :** మహాత్మ జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి ఉత్సవాలను నల్లగొండ లోని జ్యోతిబాపూలే క్లాక్ టవర్ సెంటర్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ గారు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప మహానీయుడు, ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బలహీన వర్గాల అక్షర జ్యోతి, కార్మికులకు దిక్సూచి, మహిళలకు ధ్వజస్తంభం అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు బీసీలు పాటుపడాలన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఇప్పుడు ఇచ్చినటువంటి జీవో 46 ప్రకారం బీసీలకు అన్నారు. 135 సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతుల పైన పోరాడిన జ్యోతిబాపూలే ఆశయాలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. కోర్టులు కూడా సామాజిక అంశాలను ప్రస్తావించకుండా తీర్పులు ఇవ్వడం వల్ల సమాజంలో అసమానతలు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కంది సూర్యనారాయణ, నల్ల సోమ మల్లన్న, నకిరేకంటి కాశయ్య గౌడ్, వాసుదేవుల వెంకట నరసయ్య, చిక్కుల రాములు, జివాజీ ఇంద్రయ్య, కొల్లోజు సత్యనారాయణ, జెల్లా ఆదినారాయణ, వాడపల్లి సాయిబాబా, చొల్లేటి రమేష్, ఎరుకల శంకర్ గౌడ్, మల్లికార్జున గౌడ్, బొమ్మరపోయిన కేశవులు, శ్రీహరి ముదిరాజ్, విద్యార్థి సంఘ నాయకుడు నల్ల మధు యాదవ్, మహిళా నాయకురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి



## డిసిసి ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాక్కిడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల గెలుపే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించి గెలిపించాలని కోరనైనది. సమిష్టి నిర్ణయాలతో పార్టీ నీ గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త కృషిచేసి గెలిపించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలైన ఆరు గ్యారంటీలను ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహాలక్ష్మి పథకం,రైతు రుణమాఫీ లాంటి పథకాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, ఎండి అక్బర్ అలీ, మండల మాజీ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ,మండల నాయకులు, రాచకొండ రమేష్ బాబు, మైనార్టీ నాయకుడు ఎండి రైమ్ షరీఫ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్లు యాదయ్య, భూపని బలరాం, ఎండి ముస్తఫా ఖాన్, చిలుకూరి శ్రీనివాసులు, రవికుమార్, అందే యాదయ్య, రేవనపల్లి గోపాలు, పద్దుల యాదగిరి, కట్ట గాలి భూషణ్, గుండా మల్ల మల్లేష్, ఈసం శివకుమార్, వేములయ్య, రాసమల్ల వెంకటయ్య, ఉప్పరపోయిన చిన్న యాదయ్య, చిలువేరు నరసింహ, గుత్తా శేఖర్ రెడ్డి,ఎర్రోళ్ల లింగస్వామి, వనమోని వెంకటేశం, జక్కల యాదయ్య, ఎండి మూసా ఖాన్, ఎండి అబ్బు, పెద్దగోని విష్ణు గౌడ్, గునిగంటి రాజు గౌడ్, సింగం కృష్ణ, పూసరి వెంకటేశం, ఇడం సాయి, శికిల మెట్ల హేమేంధర్, బద్దం గిరి గౌడ్, కడారి యశ్వంత్ యాదవ్, కడారి శంకరయ్య, బల్గూరి శివ, కొల్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన దుబ్బాక ఆకాష్ రెడ్డి

### ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 28. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామానికి చెందిన కొయ్యడ అంజయ్య గౌడ్ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా శుక్రవారం మృతుడి దశదినకర్మ కార్యమానికి ఆకాశ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి హాజరై మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ ,మాజీ సర్పంచ్ యెర్ర బుజంగం,నూనె వెంకటేష్ ,నూనె వినోద్,గుండెబోయిన రాజేష్,గొడుగు నవీన్,కనుగు విజయ్,గుండెబోయిన బాలు,శేఖర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతి- బొమ్మరబోయిన కేశవులు




**నల్గొండ నవంబర్ 28 ప్రభాత సూర్య:** మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతినీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నల్లగొండలోని మహాత్మా జ్యోతిభాపూలే విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని చెప్పారు. డా. బీ ఆర్ అంబేద్కర్ కు గురువు అయిన పూలే విద్య ద్వారానే బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆనాడే చెప్పి ఆచరణకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బాలికలకు చదువు ఎందుకు అన్న కాలంలోనే దానిని ఎదిరించి చదువు అవసరం ఆవశ్యకతను వివరించి తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి ఆమె ద్వారా బాలికలకు విద్య నందించారని చెప్పారు. తన భార్య ద్వారా ఎంతో మంది బాలికలకు, మహిళలకు చదువు నేర్పించి దేశంలోనే తొలి మహిళ గురువుగా తీర్చిదిద్దారని కొనియాడారు. పూలే సేవలు మరువలేనివనీ చెబుతూ అన్ని వర్గాలు ఆయనను గుర్తుచేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, జీడిమెట్ల రమేష్, మేఖల శ్రీహరి, మేడి యాదయ్య, వంశీ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేయండి..

### యం.సి.పి.ఐ. యు మియాపూర్ డివిజన్ కమిటీ

### కార్యదర్శి, సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**మియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకి 2023 సం"లో నూతనంగా 1 కోటి 51 లక్షల రూపాయలతో శిలాఫలకం వేసి దాదాపు మూడు సంవత్సరాల అవుతున్నఇంకా పాఠశాల భవన నిర్మాణం అసంపూర్ణంగా కట్టి వదిలేయడం వల్ల దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గదులు సరిగ్గా లేకపోవడం వలన ఒక్కొక్క తరగతులలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చదివించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు కావున వెనువెంటనే స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిన్న సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్ కి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చెప్పడం జరిగింది. అందులో కార్పొరేటర్ ప్రియారిటీగా ప్రజా సంక్షేమం అవసరం కొరకు వినియోగించుకోవచ్చు అందులో నుంచి 30 లక్షల రూపాయలు అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న పాఠశాల భవనం పని పూర్తి చేయుటకు కేటాయించాలని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ నాయకత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉన్న మీ సేవ సెంటర్ ని తొలగించాలి.మంజూరైన ఒక కోటి 51 లక్షల రూపాయలు ఎక్కడ వినియోగించారు పాఠశాల భవనానికి వినియోగిస్తే భవనం అసంపూర్ణంగా ఎందుకుంది అనేది ప్రజలకు సమాధానం డిమాండ్ చేశారు. మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి ఎక్కడ చదువుతున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ (యు) మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులుకార్యదర్శి వర్గ సభ్యులు యం డి సుల్తానా బేగం, జి శివాని, ఎండి రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చింతల భూపాల్ రెడ్డి

# చిరస్మరణీయుడుగా నిలిచాడు





### నిస్వార్థ ప్రజా సేవకుడు చింతల భూపాల్ రెడ్డి

### స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి ప్రజా సేవకుడిగా విశేష సేవలు అందించారు...

### అపర భగీరథుడి గా ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా....

### మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

### మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు

### వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్


**చౌటుప్పల్. నవంబర్ 28. ప్రభాత సూర్య :** అమరజీవి కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి నిస్వార్ధ ప్రజా సేవకుడిగా ప్రజలకు విశేష సేవలందించారని, ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో శుక్రవారం రోజున వలిగొండ రోడ్డులోని ఎమ్మెస్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన అమరజీవి చింతల భూపాల్ రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి,ఉజ్జిని యాదగిరి రావు, అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ లు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ... చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి తనదైన స్వచ్ఛమైన పాలనతో చౌటుప్పల్ అభివృద్ధిలోనూ ఎంపీటీసీగా గాను తనదైన ముద్రవేసి ప్రజారాజకంగా పాలన సాగించిన మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అని అన్నారు.మానవ జీవితంలో పుట్టుక చావు సహజమే అయినప్పటికీ ప్రజా ఉద్యమ నాయకులు చనిపోతే ప్రజా ఉద్యమాలకు వర్గ పోరాటాలకు నష్టదాయకమన్నారు. చింతల భూపాల్ రెడ్డి చౌటుప్పల పట్టణంలో ఎనలేని సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చేశారని గుర్తు చేశారు. చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు నీటి సమస్యను తీర్చి అపర భగీరథుడిగా పేరుగాయించాడని పేర్కొన్నారు. ప్రజా నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా, రైతు నాయకుడిగా చింతల భూపాల్ రెడ్డి తనదైన శైలిలో చౌటుప్పల ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా గుర్తుండిపోయాడన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ. చౌటుప్పల్ ప్రాంతంలో బలమైన ఉద్యమ కేంద్రంలో పార్టీ నిలబెట్టడానికి భూపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. కందాల రంగారెడ్డి మృతి తర్వాత పార్టీని నిలబెట్టిన ఘనత చింతల భూపాల్ రెడ్డి కే దక్కిందన్నారు . సమాజంలో కొనసాగుతున్న దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధనిక, పేద, తేడాలేని ,సమాజ నిర్మాణం కోసం మతసామరస్యానికి స్త్రీ ,పురుష, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం మార్క్సిస్టు పార్టీ చేపడుతున్న పోరాటంలో భూపాల్ రెడ్డి పాత్ర గొప్పదని అన్నారు. మరిన్ని వర్గ పోరాటాల ద్వారా చింతల భూపాల్ రెడ్డి ఆశయాలను నెరవేరుస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపిఎం నిర్వహించే ప్రజా పోరాటాలు పాల్గొని భూపాల్ రెడ్డి ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు. రైతు,కూలి,కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు: మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన చింతల భూపాల్ రెడ్డి సంతాప సభ కార్యక్రమానికి హాజరైన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన చింతల భూపాల్ రెడ్డి ప్రజా ఉద్యమాన్ని ఉన్నతంగా నిలబెట్టడంలో అద్వితీయమైన పాత్ర పోషించాడని గుర్తు చేశారు. చిన్నతనం నుండి వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితులై కందాల రంగారెడ్డి తదానంతరం చౌటుప్పల్ ప్రాంతంలో నిలిచిన సిపిఎం ఉద్యమాన్ని తన భుజాల పైకి ఎత్తుకొని రైతు కూలీ కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. యువత పడుతున్న సమస్యలపై యువకులను చైతన్యం చేసి అనేక యువజన పోరాటాలను నిర్వహించారని అన్నారు. చౌటుప్పల్ మండలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మించడంలో చింతల భూపాల్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించాడన్నారు. గ్రామాల్లో దాడులు నిర్బంధాలు జరుగుతున్న సందర్భంలో వారికి ధైర్యాన్ని ఇచ్చి రాజకీయ శత్రువులకు సింహం స్వప్నంగా మారాడని అన్నారు. తాగు జలాలు సాధించడంలో చింతల భూపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిది:ఉజ్జిని యాదగిరిరావు చౌటుప్పల్ ప్రాంతానికి తాగు జలాలు సాధించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు చింతల భూపాల్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. బహుజన ప్రజా నాయకుడు చింతల భూపాల్ రెడ్డి అని తెలిపారు . ఈ ప్రాంతంలో తాగు, జలాలు సాధించడంలో భూపాల్ రెడ్డి పాత్ర, కృషి ఎనలేనిదని కొనియాడారు . చౌటుప్పల్ ప్రాంతంలో నీటి సమస్య ఉన్నప్పుడు పొట్టకు వచ్చిన తన సొంత పంటను సైతం ప్రక్కన పెట్టి ప్రజల దాహార్తి తీర్చడానికి తన సొంత బోరును సైతం గ్రామ ప్రజలకు అంకితం ఇచ్చిన మహోన్నత వ్యక్తిని అన్నారు. చింతల భూపాల్ రెడ్డి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవకు అంకితం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం ,బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, అవ్వారు రామేశ్వరి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మర్రి రామ్ రెడ్డి ,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, బండారు నరసింహా, గోపగోని లక్ష్మణ్ ,దండా అరుణ్ కుమార్ ,ఉస్కాకుల శ్రీను, పల్లె మధు కృష్ణ , భూపాల్ రెడ్డి కుమారుడు విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, అంజమ్మ, లక్ష్మమ్మ ,లలిత, భాగ్యలక్ష్మి ,యాకూబ్ రెడ్డి, నర్సిరెడ్డి ,రేహాన్ష ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను

# పొడిగించి త్వరగా పూర్తి చేయాలి..

### పలు సమస్యల పై జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందించిన బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పై చేపట్టబోయే ఫ్లైఓవర్ పనులను గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు పొడిగించి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మరియు అంజయ్య నగర్ స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేసి, శుభ్రం చేసి, కనీస వసతులు కల్పించాలని కోరుతూ వెస్ట్ జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ని కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి డివిజన్ పరిధిలో రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికి నీళ్ళు అధికంగా చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని, ఈ సమస్య పరిష్కారానికి రైల్వే బ్రిడ్జి పై సాంటా మరియ స్కూల్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు 124 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసారనీ, కానీ పెరుగుతున్న జనాభా మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రయోజనార్థం కొరకు గుల్మోహర్ పార్క్ టర్నింగ్ వద్ద నుండి లింగంపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వరకు రోడ్ విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి



తీసుకురావాలి అలాగే భవిష్యత్తులో మరింతగా పెరగబోయే జనాభా, మరియు నిర్మాణాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు, గతంలో 2002 లో హిందూ,ముస్లిం , క్రిస్టియన్లకు కలిపి స్మశాన వాటికకు 5 ఎకరముల భూమిని కేటాయించారని, సరైన సౌకర్యాలు లేకపోవడంతో స్మశాన వాటికకు వెళ్ళడానికి సరైన మార్గం లేక, అలాగే వర్షాకాలంలో నీరు పోయే దారి రాంకీ వారు ఆక్రమించడంతో చేసేది లేక బురద నీటిలోనే ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, గతంలో కాలనీ వాసులు కోర్టును సంప్రదించగా హద్దులు ఏర్పాటు చేసి కాలనీ వారికి అప్పగించాలని తీర్పు ఇచ్చిన అధికారులు నుండి సరైన స్పందన లేదని ఇకనైనా స్పందించి, ఆక్రమణలను తొలగించి , హద్దులు ఏర్పాటు చేసి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు దహన ప్రక్రియలకు అవసరమయ్యే ఏర్పాట్లు మరియు కనీస వసతులు కల్పించి తక్షణమే స్మశానవాటికను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరామని, జోనల్ కమిషనర్ హేమంత్ సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు రవి నాయక్, మన్యం కొండ సాగర్,ఆత్మారామ్, బీజేవైం అధ్యక్షులు మహేష్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.











# నాలా ఆక్రమణపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు..

**శ్రీ చైతన్య కళాశాల బరితెగింపు వెనుక 'మతలబు' ఏమిటి? నాళాల ఆక్రమణ తో జలమయం అవుతున్న కాలనీ ప్రజల గోడు పట్టదా..**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినగూడ ప్రాంతంలో ఐదు ప్రధాన చెరువులను కలిపే అత్యంత కీలకమైన గొలుసుకట్టు నాలా ఆక్రమణ పెను సంచలనం సృష్టిస్తోంది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే, పట్టపగలు ఈ జీవనాలా రూపురేఖలు మార్చివేసి, దారి మళ్లించి, శాశ్వత బాక్స్ డ్రైన్‌ను నిర్మించినా, అడ్డుకోవాల్సిన ప్రభుత్వ మూడు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ అంతే కాకుండా నాలా కబ్జాపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు నవంబర్ 14, 2025న తనిఖీ నిర్వహించి, శ్రీ చైతన్య యాజమాన్యం నాలాను ఆక్రమించి, మట్టి వ్యర్థాలతో పూడ్చివేసినట్లు ధృవీకరించారు. దీనిపై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవంబర్ 15న తక్షణ చర్యల కోసం జీహెచ్‌ఎంసీ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు అధికారిక లేఖలు అందజేశారు. లేఖలో ఆక్రమణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగిందని నాలాలో వ్యర్థాలు వేయడాన్ని నిలిపివేసి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ కు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు ఈ ఆదేశాలన్నీ లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల మేరకు తప్పనిసరని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు. కబ్జా పై అధికారుల పాత్ర కొట్టొచ్చినట్లు ఉంది అని తేట తెల్లం అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం పనులు మొదలుపెట్టిన యాజమాన్యం, నాలాను లోలోపల కబ్జా చేసి, దాని దారి మార్చి, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన విషయం స్థానిక అధికారులకు తెలియకుండా ఉందా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఐదు చెరువుల అనుసంధాన మార్గాన్ని దారి మళ్లించి, పూడ్చివేసి, బాక్స్ డ్రైన్ నిర్మించాలంటే... స్థానిక అధికారుల సహకారం మరియు పాత్ర లేకుండా సాధ్యపడే పని కాదు, అని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంతటి భారీ అక్రమ నిర్మాణం పట్టపగలు జరుగుతున్నా, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అధికారుల అండదండలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. చర్యల జాప్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇరిగేషన్ అధికారులు లేఖ అందించి రోజులు గడుస్తున్నా, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టడంలో ఆలస్యం వహిస్తుండటంపై స్థానికులకు తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని, ఈ నాలా ఆక్రమణ వెనుక వారి పాత్ర కూడా ఉందనేందుకే ఈ నిష్క్రియత అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల నాలాను పూర్తిగా పూడ్చివేసిన కాలేజ్ యాజమాన్యం. ప్రభుత్వం ఒక పక్క చెరువులు, నాళాలను ఆక్రమణల కి గురి కాకుండా హైడ్రా ను ఏర్పాటు చేసి అద్భుతమైన ఫలితాలను చూపిస్తుంటే, అధికారుల పని తీరు ఇలా ఉందని అన్నారు. అధికారులు ఇకనైనా జాప్యం విడనాడి, లోకాయుక్త ఆదేశాల మేరకు తక్షణమే నాలా ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాలాను పూర్వస్థితికి తీసుకురావాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వినాశనానికి కారకులైన కబ్జాదారులపై, వారికి వంత పాడిన అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

# గచ్చిబౌలి డివిజన్ కేశవనగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్..

**పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు శుక్ర వారంరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, స్థానిక నేతలు, కార్యకర్తలు తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం, రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేయించడం, చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు .రోడ్లు, నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను



ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను వర్గీకరించి ఇవ్వాలని, ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్, నగేష్, హనుమంతు, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద్, వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ, బాబు, కుమార్, విజయ్, యాదయ్య, దేవరాజ్, కరుణాకర్ ,గణేష్, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్, కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర 150 కార్పొరేటర్లకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ శుభవార్త

**ఒక్కొక్క డివిజన్ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి**

**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రభాత సూర్య) :** హైదరాబాద్ నగరంలో ఉన్న 150 మంది కార్పొరేటర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని ఒక్కొక్క డివిజన్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు



దాదాపు మూడు కోట్లను ప్రకటించిందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కార్పొరేటర్లు ఈ నిధులను అస్తవ్యస్తంగా ఉన్న వారి డివిజన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి ఉపయోగించవలసిందిగా మనవి చేస్తున్ననని తెలిపారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో గల వీధిలైట్ల దగ్గర నుంచి, రోడ్ల మరమ్మతులు వరకు పట్టించుకోని కార్పొరేటర్లు పాలనను గాలికి వదిలేశారని అన్నారు. అభివృద్ధి చేయకుండా, ప్రభుత్వం కేటాయించిన 2 కోట్ల నిధులను ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తే ప్రజా కోర్టులో ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే బంగారు తెలంగాణ పేరుతో దోపిడికి గురి అయ్యామని, మీరు చేసిన అభివృద్ధికి, నిధుల వాడకానికి శ్వేతపత్రం విడుదల చేయాలి అని అన్నారు.

# ప్రతి ఒక్కరూ మీ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి : దబ్బటి శేఖర్



**యాదాద్రి భువనగిరి, నవంబర్ 29(ప్రభాత సూర్య):** సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కులం మతం భేదం లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగ ఓటు హక్కును కల్పించింది ఈ యొక్క ఓటు హక్కును స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును ఐదు సంవత్సరాల పాలనలో పోలింగ్ బూత్ లోకి వెళ్ళిన తర్వాత ఒక్క నిమిషంలోనే తిరగవేస్తుంది కావున సమాజంలో ప్రజల సమస్యలపై అవగాహన గ్రామ అభివృద్ధికి సహకరించే వ్యక్తిని సరైన నిర్ణయం తీసుకొని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి సహకరించి ఓటు హక్కు కలిగి ఉన్న వారందరూ వినియోగించుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నాను.

# హత్నూర గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆవుల రాజిరెడ్డి**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 28 :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు వేగంగా సాగుతున్నాయి. హత్నూర గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో హత్నూరకు చెందిన పలువురు మాజీ వార్డు సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరికల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించే సంకల్పం మీద నమ్మకం ఏర్పడినందుకు పార్టీలో చేరుతున్నాము అని తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం జట్టు భావనతో పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ బలం మరింత పెంచాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చేరికల కార్యక్రమంలో హత్నూర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఛాంపియన్ షిప్ కు ఎంపికైన బాలాజీ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్28:** హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఆందోలు బాలాజీ ప్రతిష్టాత్మకమైన దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాల్యాయ ఛాంపియన్ షిప్ కు తాను ఎంపికైనట్లు శుక్రవారం బాలాజీ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఇది నా వాలీబాల్ ప్రయాణంలో ఒక మైలు రాయి గా నిలుస్తుందన్నారు. నా నిరంతర కృషి వల్లే ఈ అవకాశం దక్కిందన్నారు. తన వాలీబాల్ కోచ్ జానీ మాస్టర్ నిరంతర మార్గ నిర్దేశం, ఆయన ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే నేను ఈ స్థాయికి చేరగలిగానని బాలాజీ పేర్కొన్నారు. దక్షిణ మండల ఛాంపియన్ షిప్ లో వివిధ ప్రాంతాలనుండి ఉత్తమ యువ ప్రతిభా వంతులు పాల్గొంటారని, ఈ ఎంపిక బాలాజీ ప్రతిభకు జె ఎన్ టీయూ లోని బలమైన క్రీడా సంస్కృతికి నిదర్శనమనీ బాలాజీ చదువుకున్న వి జీ ఐ టి కళాశాల యాజమాన్యం అన్నారు. ఈ సందర్భంగా బాలాజీని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సంస్థకు గౌరవం తీసుకువస్తాడనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు. ఇప్పుడు బాలాజీ మరింత ఉక్కు సంకల్పంతో ముందుకు వెళ్తూ విశ్వ విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.





## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ం- వీరమల్ల అరుణ్

**చిట్యాల, నవంబర్ 28(ప్రభాత సూర్య)::** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వీరమల్ల అరుణ్ కుమార్ నేరడ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ యువకులు రాజకీయాల్లో రాణియాలని ప్రజాసేవలో అనునిత్యం కొనసాగాలని ఒక ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో నేరడ గ్రామానికి చెందిన యువకులు పాల్గొనడం జరిగింది

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**పెబ్బేరు నవంబర్ 28 ప్రభాత సూర్య:** అంటరానితనం, అస్పృశ్యలకు వ్యతిరేకంగా పోరాడి, అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పించిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా. పెబ్బేరు మండలం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ లో జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ స్టేట్ ఈసీ మెంబర్ గణపురం కృష్ణ , వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడెం వెల్ల స్వామి పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎర్రం భరత్ పట్టణ అధ్యక్షులు తిమ్మన్న గారి అశోక్ సామ్రాట్, వనపర్తి జిల్లా బి వి ఎఫ్ కన్వీనర్ బదుగం కార్తీక్, గూడెం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి రెండోవ రోజు నామినేషన్లు



**గట్టుప్పల. ప్రభాత సూర్య నవంబర్:28** గట్టుప్పల మండలం చండూర్ డివిజన్. ఆర్డీవో శ్రీదేవి తనిఖీలు చేస్తూ ఏడు పంచాయతీ పరిధిలోని రెండో రోజు మండల వ్యాప్తంగా సర్పంచ్ గా 9 నామినేషన్లు వార్డు సభ్యులు గా 25 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్.గా.గట్టుప్పల3.వెల్మకన్నే1.తెరటపల్లి1.అంతంపేట1.నమాపురం3 వార్డు సభ్యులు గా.గట్టుప్పల19.తెరటపల్లి2.నామాపురం3.శేరిగూడెం1.నామినేషన్ దాఖలయ్యాయి.

## సంగారెడ్డి జిల్లాలో ఎన్నికలు మూగుసే వరకు ప్రజావాణి రద్దు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 28:** గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.



# బ్యాంకర్లతో సైబరాబాద్ పోలీసుల సమీక్ష సమావేశం...





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంక్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్యాంకులు%–%పోలీసుల మధ్య సమాచార మార్పిడి, సైబర్ నేరాల కేసుల్లో త్వరితగతిన ఛేదించడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోవడం శోచనీయమన్నారు. నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, ఆన్‌లైన్ స్కాములు, ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో స్కీముల వల్ల ప్రజలు కష్టపడి పొదుపు చేసుకున్న రూపాయి రూపాయి.. డబ్బులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ మోసాల కంటే సైబర్ మోసాలలోనే ప్రజలు ఎక్కువగా డబ్బు నష్టపోతున్నారన్నారు. కావున బాధితులు తమ డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకులు బలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అకౌంట్ ఫ్రీజ్ స్థితి నిర్ధారణ, బ్యాంక్ అకౌంట్ డీఫ్రీజ్ అభ్యర్థనల్లో ఆలస్యం కారణంగా పోలీసుల దర్యాప్తులో అడ్డంకిగా మారుతోందన్నారు. బ్యాంకులు అకౌంట్ స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు పంపించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బ్యాంకులు సకాలంలో స్పందించి పోలీసులకు సహకరించాలన్నారు. ఖాతా ఫ్రీజ్ అయిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలను వెంటనే ఫ్లాగ్ చేయాలని, మ్యూల్ అకౌంట్లను గుర్తించడంలో బ్యాంకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేవైసీ ప్రక్రియలు కఠినంగా ఉండాలని చెప్పారు. ఫ్రిజ్ అయిన అకౌంట్ స్టేట్‌మెంట్లు ఎక్సెల్ ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు. ప్రతి బ్యాంకులో ప్రత్యేక సైబర్-క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. నోడల్ ఆఫీసర్లు, వారి బ్యాకప్ సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్రీజ్/డీఫ్రీజ్ అభ్యర్థనలు, స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు 3 రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు సిబ్బంది కి సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయంగా ఉండేలా బ్యాంకింగ్ శాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. బ్యాంకులు%–%పోలీసుల సమన్వయంగా పనిచేస్తే సైబర్ దర్యాప్తులు వేగవంతమవుతాయని స్పష్టం చేశారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తమ బ్యాంకు ఖాతాలను సరిచూసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మెడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటి డీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీలు, ఏసీపీలు, వివిధ బ్యాంకు అధికారులు, ఇన్ స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 30న తిప్పర్తి లో జరుగనున్న టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి



**మర్రిగూడ నవంబర్ 28 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ TSUTF నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు తేది. 30.11.2025 ఆదివారం ఉదయం 10 గంటల నుండి తిప్పర్తి మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ గంట నర్సిరెడ్డి ప్రాంగణం(కె ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్) లో జరుగుతాయని ఈ సమావేశాల ప్రారంభ సభకు ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని TSUTF తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక ఘుడియ గౌరారం పాఠశాల నందు టి ఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల ఉపాధ్యక్షులు బి.వెంకటేశం గారిచే కలిసి జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయుల మహాప్రదర్శనతో ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జంగయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరవుతారు. విద్యారంగా పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలు- పరిష్కార మార్గాలు లక్ష్యంగా సమావేశాలు కొనసాగుతాయన్నారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,హేమ, భాగ్యలక్ష్మి, సుమలత,సువర్ణ, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

### సంగారెడ్డి టౌన్ లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 28 :** సంగారెడ్డి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేసి,జిల్లా కేంద్ర సంగారెడ్డి పట్టణంలో ప్రమాదాలు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.నేడు సిపిఎం ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల విడుదల చేశారు. సంగారెడ్డి పట్టణం లో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రతి నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సంగారెడ్డి చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు స్పీడు బ్రేకర్స్, ట్రాఫిక్ సిగ్నల్ లు, జిబ్రా సింబల్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కేంద్ర పట్టణం సంగారెడ్డి టౌన్ లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టలో ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రమాదం జరిగిన తరువాత చర్యలు కాదు ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకుంటే ఆందోళన చేస్తామని అన్నారు.

# గంజాయి కేసులో నలుగురికి పదేళ్ల జైలు శిక్ష

### రూ. లక్ష చొప్పున జరిమానా..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 28 :** సంగారెడ్డి ఫస్టు క్లాస్ అడిషనల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి జయంతి నలుగురు గంజాయి అక్రమ రవాణ నిందితులకు పదేళ్ల పాటు జైలు శిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారని మెదక్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిషన్ తెలిపారు. 2021 ఫిబ్రవరిలో 102 కేజీల గంజాయిని అక్రమంగా రవాణ చేస్తు ఉండగా జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ నమోదు చేశారు.సంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై హెచ్ఏ మోహన్‌కుమార్ రమేష్ రెడ్డి గంజాయిని పట్టు కున్నారు. ఈ కేసును జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై ఎం.టి కుమార్ కేసు నమోదు చేశారని డీసీ తెలిపారు. ఈ కేసులో సంగారెడ్డి జిల్లా కోర్టులో వాదనలు విన్న న్యాయమూర్తి జయంతి రాథోడ్ మోహన్, రాథోడ్ వెంకట్, కేతావత్ పాండు నాయక్, రాథోడ్ మోతిరాంలకు పది సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.లక్ష చొప్పున జరిమాన విధించారు. గంజాయి నిందితులకు శిక్షలు పడేవిధంగా చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సిబ్బంది డిప్యూటి కమిషనర్ హరి కిషన్ అభినందించారు.





## 30 రోజులో శబరి పాదయాత్ర ముగింపు

### పెబ్బేరు స్వాములు ఇరుముడితో అయ్యప్ప స్వామి దర్శనం



**పెబ్బేరు నవంబర్ 28 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి ఏటా అయ్యప్ప మాల దారణ వేసి స్వాములు పాదయాత్ర చేస్తారు . గోనెల అరవిందు కన్య స్వామి మాలవేసినా తర్వాత అక్టోబర్ 29 తారీకు పెబ్బేరులో ముగ్గురు స్వాములు పాదయాత్ర తో బయలుదేరారు. 30 రోజులో శబరికి చేరుకున్నారు. మాల ధారణ వేసి శుక్రవారానికి 41 రోజులు పూర్తి చేసుకున్న. గోనెల అరవిందు కన్య స్వామి. కార్తీక్ రెడ్డి స్వామి. నాగరాజు స్వామి. శబరిలో ఇరుముడితో అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకున్నట్లు స్వాములు తెలిపారు.

## న్యాయవాదిగా పట్టా పొందిన ఎండి అఫ్రోజ్ కు ఘనంగా సన్మానం



**పెబ్బేరు .నవంబర్ 28 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో మస్జీద్ ఏ మూస కమిటీ మస్జీద్ చైర్మన్ అబ్దుల్ మతీన్ సహబ్,జనరల్ సెక్రెటరీ ముజీబ్ సహబ్ గారి ఆధ్వర్యంలో పెబ్బేరు ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ న్యాయవాదిగా బార్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం జుమా నమాజ్ తర్వాత మూస మస్జీద్ కమిటీ మత పెద్దలు శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మత పెద్దలు సత్తార్ సహబ్, ఖుదుస్ సహబ్,గులాం రసూల్ సహబ్,హలీం సహబ్,ఆర్బాబ్ సహబ్, మొయినుద్దీన్ సహబ్,మజీద్ సహబ్, షాహీద్, ఇర్ఫాన్,మునీర్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ దిమ్మతిరగాలి

### మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి పిలుపు

నిజామాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి

వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేపంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంద సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు!

**గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి.**

మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విదుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను




ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు

తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం ప్రక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ

ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# రాజకీయమంటే హంగామా చేయడమా !

**రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు.**

పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న

భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తించడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది.




## రాజాసాహెహెబ్‌పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ ది రాజా సాబ్ చిత్రం పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీ దారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభి ప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. 'ది రాజా సాబ్'లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10-14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో 'ది రాజా సాబ్' నువచ్చే జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు.

## యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.






## మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ ఛైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

## తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్సులు


**దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు**



ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట,,÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది.

## రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.